


పూడిపెద్ది వెంకటరమణయ్యా గారు

"మ. అతఁడా వాతపరంపరాపరిమళ వ్యాపారలీలన్ జనా
న్వితమిచ్చోటని చేరఁబోయి కనియెన్ విద్యుల్లతావిగ్రహన్
శతపత్రేక్షణఁ జంచరీకచికురన్ జంద్రాస్యఁ జక్రస్తనిన్
నతనాభిన్ నవలా నొకానొకమరున్నారీశిరోరత్నమున్."

నిజంగా యీక్షణంలో ప్రవరుడు మహాఅదృష్ట వంతు డంటాను. ఆగాలి పీల్చినవాడు సుఖంలో తేలి మైమరచిపోతాడుగానీ మరేమేనా వుందా? కాని వట్టిముండాకోడు కే ప్రవరు డలా అయ్యేడుకాడు! షెర్లాక హోమ్సులాగు జనాన్వీత మిచ్చోటనిమాత్రం తెలుసుకున్నాడట! ఇలాటి ఆలోచన కప్పుడవకాశం యెలా కలిగిందో! స్వర్గద్వారం తెరుస్తూవుంటే ద్వారపాలకుల స్వభావనిర్ణయం చేస్తూ నిలబడ్డవాడొక్కప్రవరుడే కన బడ్డాడు! ఈమనుచరిత్ర చదువుతూవుంటే ఆహిమవ న్నగప్రాంతం, అక్కడి ఉద్యానవనాలూ, వాటిలో ఆపూలమొక్కలూ, వాటిమధ్యను తిరిగే ఆవరూధినీ, ఇవన్నీ తలచుకుంటే నాకు సీమలోని ఆవెనకటిరోజులు జ్ఞాపకంవస్తున్నాయి! హాంప్షైరులోని బంగళా ముందుతోట క్లారాతోకూడా నాకళ్లకు కడుతూంది! నాకాళ్లు జల్లు ...టూంది! అవన్నీ అవోరోజులు! అప్పుడుగానీ నే నీప్రె... ...త చదివివుంటే క్లారాను తప్పకుండా పెళ్లాడివుం... ...కొట్లాడుతూన్న విలాస

శృంగారాలు పైకుబకడానికి కావ్యసహాయం వుండాలంటాను — కవికానివాడికి — నిజంచెప్పవలసివస్తే ఆయింగ్లీషు స్త్రీలకున్న విలాసాల్లో పాతికోవంతయినా మన హైందవస్త్రీలకు లేవంటాను. అందులోనూ నాఅదృష్టం కాబోలు శ్యామల వట్టిమొద్దు. ఒక్కటయినా విలాసచేష్ట లేదుగదా. అది యెంతసేపూ యీమనుష్య జన్మం యేదోవ్యవహారం తెలిపిచేసుకోడానికే త్తే మనన్ని ఎలాగో బొట్టమోపుగా నిలబడి యీవ్యవహారం చక్కబెట్టుకుపోదామనిన్ని చూస్తూన్నట్టుంటుంది. ఈ సృష్టిఅంతా శ్యామలలాగే వుంటే ఇక దాన్ని అనుభవించేవా డెవడు? ఆమీద దానికది సిగ్గో విరక్తో నేను చెప్పలేనుగాని నాతో కలిసిమెలిసి పూలతోటలో తిరగడానికయినా ఒప్పుకోదు! జన్మంయెత్తేక నాలుగూ అనుభవించాలా? వద్దా? ఈయౌవనం నాలుగురోజులూ కళ్లుమూసుకుంటే తరవాత అంతా వట్టిదే! ఏముంది? అనుభవించడం చేతకాకపోయిన తరవాత యీసృష్టి సామ్రాజ్యానికి పట్టంకట్టుకుంటేమాత్రం యేంలాభం?...

ఈసంగతులన్నీ పూసగుచ్చినట్టు శ్యామలతో చెప్పేను. చెప్పేదేమిటి? క్లారా కెవరు చెప్పేరు? నకనకలాడే ఆ నడుంమీద తూగుతూన్న భారంతో కొంచెం వంగి పాదాలు నేలకంటీ అంటడంగా నడుస్తూ క్లారా ఆనాడు నావేపు సున్నితంగా సవిలాసంగా అమృతతుషారంలాగు వెన్నెలతీగెలాగు పారేసిన ఆ క్రీగంటిచూపు క్లారా కెవరు తీర్చిదిద్దేరు? సహజంగా వుండాలి. నేను తిరిగీ ఇండియాకు ప్రయాణం అవుతున్నానని క్లారాతో చెప్పేసరికి ఆమె ముఖవికాసం–

"ఉ. ఎక్కడియూరు కాల్ నిలువ
కింటికిఁ బోయెద నంచుఁ బల్కె– దీ
నెక్కటి మాకుటీరనిల
యంబులకున్ సరిరాకపోయెనే
యిక్క డిరత్నకందరము
లిక్కడినందనచందనోత్కరం
బిక్కడి గాంగ సైకతము
లిక్కడి యాలవలీనికుంజముల్."

అన్న పద్యానికి వ్రాసినబొమ్మలాగే వుంది! నేనూ ప్రవరుడులాగు నాశ్యామలే నాకు స్వర్గంఅని, నామీద నదేమో విలాసాలూ చమకులూ వ్రిమ్మరిస్తుందని తిరిగివచ్చేశాను. వచ్చేసరి కేముంది? మట్టిబొమ్మ! పట్టిపెద్దమ్మ! ...ఎంతధనముంటే యేమిటి? పురుషుడి కెంత తెలివి తేటలుంటేయేమిటి? ఇల్లాలిలో శృంగారవిలాసాలు లేకపోతే యేంప్రయోజనం? నాకు శ్యామలయీలాన్ని యేమీ సుఖంలేదని మాఅమ్మతో చెప్పేను. మాఅమ్మ దానిని దిద్దుతానంటుంది. ఏందిద్దుతుంది? అపురూపంగా పూచిన గులాబిపువ్వుకోసి,నేనందిస్తే శ్యామలందుకోదు సరిగదా, దూరంగా పారిపోతుంది! అప్పుడు నామన స్సెంతచివుక్కుమంటుందో మాఅమ్మ కేం తెలుస్తుంది? ఆవిడ అస్తమానం "సర్దుకోవాలి నాయనా, చిన్నపిల్ల సి"గ్గంటుంది. అయితే ముసలికాలంలో నా ముచ్చట్లు తీరుస్తుంది?

"ఉ. చూచిరసుళీం చుళీతక్కటక
సూచితవేగపదారవిందయై
లేచి పదంబులున్ దుముము
లేనడు మల్లలనాడ నయ్యెడన్
బూచిన యొక్కపోకనును
బోదియఁ జేరి విలోకనప్రభా
వీచికలం దదీయపద
వీకలశాంబుధి వెల్లిగొల్పుచున్."

సిగ్గయితే యిలావుండాలి! సిగ్గులో సౌఖ్యతరంగాలు వెల్లివిరియాలి! సిగ్గులో శృంగారదేవత నాట్యం చెయ్యాలి! నాకిలాటిఐశ్వర్యం ఎలాపడుతుంది?... శ్యామలయీలాన్ని నాకు రోజురోజూ జీవితంమీద అసహ్యం వస్తూంది. కొంపదీసి సన్న్యాసినైపోతానేమో?......ఏంసన్న్యాసం? వెఱ్ఱిముండాసన్న్యాసం! సన్న్యాసికావడం అంటే జీవచ్ఛవం కావడం అన్నమాటే! అంతేకాక ఒకవ్యక్తికోసం ఇంకొకవ్యక్తి సౌఖ్యపరిత్యాగం చేసుకోవడమంత వెఱ్ఱిపని అదేగాని మరొకటి లేదు. ప్రాపంచికవిషయంలో శ్యామలాకకోసనూ నేనొకకోసనూ వున్నాము. మాయిద్దరికీ యిక కలయి కేలా కుదురుతుంది? ఎన్నివిధాల ఆలోచించినా నేను సుఖపడడాని కేమీ త్రోవ కనబడకుండా వుంది! ప్రకృతిని స్వసుఖానికి ఉపయోగించుకోగలిగినవాడే పండితుడు; వాడే జ్ఞాని. అంతేగాని కూపస్థమండూకంలాగు కాలబద్ధజన్మ మెందుకూ!...నిన్నరాత్రి నే నీమాటలన్నీ చెప్పి శ్యామల్ని చక్కా వెన్నెల్లో వుద్యానవనవిహారంచేద్దాం రమ్మన్నాను. దానికి జవాబుగా శ్యామల వెఱ్ఱివెఱ్ఱిగా నగటు వెగటుగా నవ్వింది! ఆనవ్వుతో ,నేను నిలువునీరై పోయేను! నేను చదివిన ద్రౌపది నవ్వుకంటే శ్యామలనవ్వు తీక్ష్ణంగా కనిపించింది. పాపం! రారాజైన సుయోధను డానవ్వు సహించలేకపోతే తప్పా? నేనున్నూ శ్యామలనవ్వుకి ఉగ్రుడనై పోయేను. వెంటనే యేదో తెగతెంపు చేసుకుందామనుకుని మళ్లా మాముసలి దానిముఖంచూచి వూరుకున్నాను... ఈయౌవనం కాస్తా పిల్లముఖాలు చూడడంతో గడిచిపోతే యిక సుఖంలున విందడానికి వ్యవ్వరి కేముంటుంది?...ఏమైనా కానీ! నే నొకదొరసానిని పెళ్లాడివస్తాను డబ్బుంది; విద్యవుంది; నేను తలుచుకుంటే లేను? దొరసానికోసం సీమ మళ్లా విశాఖపట్నంపిచిని వాళ్లు తెగదే విలాసవతిని ఎందుకో పెళ్లా

నుకు సౌఖ్యపరిత్యాగంచేసుకోవాలి? విశాఖపట్నంలో బీచిని ఒక మేడ కొంటాను. దానిచుట్టూ ఉద్యానవనం వుండనేవుంటుంది. నౌఖర్లనీ చాకర్లనీ పెడతాను. రెండోవాళ్ల వూసు లేకుండా నేనూ నాదొరసానీ యిరవై నాలుగుగంటలూ సౌఖ్యసముద్రంలో కెరటాలమయి పెనుచుకొంటూ ఉయ్యాల లూగుతాం. విలాసోద్యానంలో వింతవింతపూలు పూస్తాం. శృంగారదేవతకి సున్నితం నేర్పుతాం. ఆనందానికొక వింతఅందం తెస్తాం. "ఆనందో బ్రహ్మ" యని వరూధిని జ్ఞాపకంచేస్తూంది. కాని నే నిలావుంటే నన్నే దొరసాని పెళ్లాడుతుంది హిందువుణ్ణి కదా?... క్రైస్తవుణ్ణయిపోతాను. ఒక ఆదివారంనాడు చర్చిలోకెళ్లి స్నానంపుచ్చుకుంటాను. మిషనరీదొర్లిలా నెత్తిమీద నన్ను పెట్టుకుని మరీ క్రైస్తవుణ్ణిగా మార్చేస్తారు. దొరాకోసం సీమలో నాకీబుద్ధి పుట్టిందిగాని క్యాథలిక్కుల్తెలుచుకో వూరుకున్నాను. ఇప్పుడాఆశకూడా తీరింది. దానికారణాన్నే చర్చిలో ప్రవేశిస్తున్నాను. తరవాత నన్నెవరేంచేస్తారో చూస్తాను!

## ౨

ఈయింగ్లీషువాళ్లకి శృంగారాలు పెట్టని సొమ్ములు. వాళ్ల అవయవసౌష్టవంకూడా మహాలలితంగా కనబడుతుంది. నిన్న సాయంత్రం చర్చినుండి వస్తూవుంటే నా ప్రెసు నన్ను ముద్దుపెట్టుకుంటూన్నప్పుడు నే నెక్కడో మాయమైపోయేను. జన్మంయెత్తినందుకు సార్థకం అయిం దనుకున్నాను. ఇంగ్లీషువాళ్లలో యిన్నిలాలిత్యాలున్నాయి కాబట్టే వాళ్లకి రాజ్యాధిపత్యం వచ్చింది. నారాణీస్థానం ఆక్రమించడానికి ప్రెసుకంటె తగిన ఆడదేది? హిందువులకు లోకాన్ని అనుభవించడమే తెలియదు. వాళ్లెంతసేపూ ఆధ్యాత్మికమేకాని ఐహికంతో సంబంధం కలుగచేసుకోకుంటారు. సుఖం అనుభవించాలి

యెక్కడైతే దేనిమిటి? నెత్తిమీదుండావాళ్లు! అసలు

నుపోలలోంచి, ఆలేఖుఅల్లికలలోంచి కుసా

లలా ప్రకాశిస్తూన్న ఆప్రెసుశరీరసౌంద

ర్యంకంటె నాకన్నులకింకేం కావా

లి? వలచేసిన పువ్వుముక్కలుకాదూ?...

యెక్కడికివెళ్లింది చెప్మా" అని

నాహముడ నీదులాడ జాక్

దొరగామారిన జగన్నాథరావు త్రుళ్లిపడ్డాడు. ప్రెసు తూరీగలాగు వుండివుండి యెక్కడికో యెగిరిపోతూ వుంటుంది. జగన్నాథరావు కది నచ్చలేదు. భార్యాభర్తలంటే ఒకతీగెలోని రెండుజంటలలాగు ఒకరిలో ఒకరు కలుసుకుపోవాలి. దానిచిగురు వ్యవనం దీనిమీదా దీనిపూలవికాసం దానిమీదా ప్రతిఫలించాలి. ఏది పుష్పించిందో యేది చిగిర్చిందో తెలియకుండా వుండాలి. ఎవరిఅలుకకులుకులు వాళ్లు ప్రత్యేకించి అనుభవించేటట్టయితే యిక ప్రణయైక్యత యెలా కుదురుతుందని జాక్ దొరగారివూహ! "అప్పలసామీ" అని జగన్నాథరావు బట్లరును పిలిచేడు. వాడురాగానే "దొరసాని యేది" అని అడిగేడు. ఎవరినో చూడబోయిందని అప్పలసామి బదులు చెప్పేడు. జగన్నాథరావు తెల్లబోయేడు. 'నాతో మాటమాత్రమైనా చెప్పకుండా మళ్లీ యిది యెక్కడికి పోయింది చెప్మా! కాఫీవేళయిపోతూంది!' "నాతో చెప్పమని దొరసాని నీకేమేనా చెప్పిందా?" అని జగన్నాథరా వప్పలసామి నడిగేడు. ఎవరో మార్టిన్ దొరను చూడడానికి దొరసాని వాల్తేరు వెళ్లిందనిన్నీ, ఎన్నిగంటలకు తిరిగివచ్చేదీ తెలియదనిన్నీ, "మిమ్మల్ని తనకోసం కనిపెట్టుకోవుండక కాఫీతాగవేయమని చెప్పింది" అనిన్నీ బట్లరు చెప్పేడు. ఆమాట విని జగన్నాథరావు తిరిగీ ఆలోచనలో పడ్డాడు. 'ఎవడో యీమార్టిను? నాకు కాఫీ యెలా నోటికిపోతుంది? నా ప్రెసు ప్రక్కను కూర్చుని తనచిన్నివ్రేళ్లతో కప్పు నోటికందిస్తూ తనకమ్మనియూర్పులు నాచెక్కిళ్లమీద విసుస్తుందనుకున్నాను. అనేకవిధాల యిప్పుడిప్పుడు సౌఖ్యపల్లవాలను తొడుగుతూన్న నామనోరసాలంమీద ప్రెసు కోకిలాకంఠనినదం వినబడకపోతే యిక నా జన్మానికి వసంతోదయం యెక్కడిది? అట్టే ఆలస్యం చేయననుకుంటాను. ఆలస్యమయితే అయిందిగాని ప్రెసు రాందే కాఫీ యెలా తాగుతాను?... ప్రియురాలికోసం వేచివుండడంలోనూ ఒకతమాషా అయినసుఖం వుంది. ఇప్పుడు ప్రెసు ప్రెసు మరింత నచ్చుతుంది. కాని నాకెందుకీయనవసరవియోగం? అవసరం వుంటే ఏనలు మేలాగే, శ్రీరామునిలాగో ప్రెసుకోసం వెతుకులాడడంలో లాలిత్యం, దుఃఖంలో కలిసిపోయేసుఖం వుంటుందేమో! ఇన్ని లాలిత్యాలు వుండి యేం చెప్మా

యిలాయింగ్లీషు భార్యాభర్తలకు ప్రత్యేకత కనబడుతుంది! ఇది యింగ్లీషు మర్యాద క్రింద లెక్కింది. లేకే నేమిటి! బైబిలు ప్రమాణం కాదుగదా! సుఖానికడ్డుతగిలే యిలాంటి మర్యాదలు కొన్ని విడుచుకోవలసిందే. ఈమర్యాదవల్ల పైరిసు ప్రవర్తనలో కొంచెం కాఠిన్యం కన్పిస్తూంది. అని నేమేమో జాక్ నోరగారింలో చించుకుంటూ వుండగానే వంటింట్లో టక్కు టిక్కుమని అడుగులచప్పుడు వినబడింది. పైరిసు వస్తూందని జాక్ నోరగారి ముఖం వికసించింది. దగ్గరవలేని రాకుండానే నవ్వుతూ పైరిసు చేయందుకొని ముద్దుపెట్టుకోబోయేడు. "అబ్బ నేను చాలా అలిసిపోయేను. ఇప్పుడు నన్నేమీ బాధించకు" అని చేయి విదల్చుకుంటూ తనగదిలోనికి పైరిసు పోయింది. జగన్నాథరావు కొంచెం చిన్నబోయేడు. మళ్లీ మనస్సును సమాధానం చేసుకున్నాడు. "పాపము! మల్లెపువ్వులాంటి పైరిసు బహుసున్నితమైంది" అనుకుంటూ కాఫీబల్లదగ్గరకుపోయి కొంచెం కాఫీ తాగి తిరిగి కుర్చీలో కూలబడ్డాడు. తిరిగి ఆలోచనలో పడ్డాడు. 'మార్టిన్ నేనెరుగలేదు పైరిసు బంధువుల్లో లేడు. ఇంకొకటి నేను ... యొందుకు వెళ్లలేదు! అది తెలుసుకుందామంటే తప్పు! ... తానైనా నాతో చెప్తుందా? అలా అయితే ముందే చెప్పదు. నేనా మొగదానికి వెళ్లడానికి లేదు. రమ్మని కాలం వుంటే కోప్పడుతుంది కాబోలు. నాకా ... వియోగం తెలియదా?' అంటూ! ఆలోచించుకుంటూ జగన్నాథరావు కుంపటిమీద కూర్చున్నట్టు కూర్చున్నాడు. ఆమె యెప్పుడు పైకివస్తుందా అని ... గదివైపు కళ్లు విశాలంగా విప్పి చూస్తున్నాడు. బట్టలు మార్చుకుని, తల తిరిగి దువ్వుకొని, బుగ్గలకు ... దిద్దుకొని, క్రొత్తదనాన్ని తోడుకొని పైరిసు టక్కు టిక్కు చప్పుడుతో బల్లదగ్గరకు వచ్చింది. ఇంతసేపూ ... గాంచకాలంలో ... చూస్తూన్న జగన్నాథరావు కన్నుల కామె దేవకన్యలా కనబడిందేమో, ఆ బుగ్గలమీద చంద్రకాంత ప్రసూనాలవిూద వాని ... ముద్దిడ తలంపు ... సంగా తిరుగుతూందో, ఆ మార్ది తీపిలో ... ప్రయోగితా ... పారిపోదుకాని, పాపం, జగన్నాథరావు మనస్సు మనస్సులా లేదు. పైరిసలావచ్చి క్రిగంటిని జాక్ నోరగారిముఖవిలాసం చూచి చూడనట్టు కుర్చీలో కూర్చుని కాఫీకప్పు మూతిదగ్గర పెట్టుకుంటూ ఎందుకో కాని చిన్ననవ్వు నవ్వింది. చిన్నబోయియున్న జగన్నాథరావు మనస్సున అది చాలావాడిగా తాకింది.



ఆనవ్వు కర్థంఏమిటి చెప్మా అని ఆలోచించేడు. జాక్ నోరను కాఫీతాగడానికి రమ్మని పైరిసు పిలవలేదు. సరిగదా, కాఫీపుచ్చుకున్నావా? అని అతనిని అడగనేనా అడగకుండా తాను కాఫీ తాగేస్తూంది మీదుమిక్కిలి నవ్వుతుంటూందికూడాను. జగన్నాథరావుకి ఈ నుకు బోధకతనం మరింత ... యిపోయింది ఏదోవిధంగా పైరిసు ప్రవర్తనకు సమాధానం వస్తేనే కాని నాకేమీ తోచదనుకున్నాడు. సుఖంకోసం యింకో అవతారం యెత్తిన నాకీ కంగారేల నెందుకన్నాడు. ఇంతకీ నేను లోలోన కుళ్ళుతూవుంటే మరింత నరకం అన్నాడు. ఎట్లాగో ఒక నాలుగు ప్రశ్నలూ అడిగి నా సౌఖ్యానికి యిలాంటి అంతరాయం లేకుండా చేసుకుందామని, "పైరి! యీ యాత్రయం నీవు చాలా సుఖంగా గడిపేననుకుంటా" నన్నాడు. ఆమాటలలో గద్గదకంఠధ్వని వుంది. పైరిసు పోల్చింది. "జౌను, నన్నిలా అడిగినందుకు నీకనేకవందనాలు" అంది పైరిసు. ఆజబాబులో వొకవిధమైనశక్తి బయల్దేరి జాక్ హృదయాన్ని తాకింది. వెంటనే అది బండరాతిని కొట్టిన బిళ్లపెంకులా చెల్లాచెదరయిపోయింది. హాం

దువుగా పుట్టి హిందువుగా పెరిగి హైందవమర్యాదల కలవాటుపడ్డ వాడి కాజబాబు ఎలా కనిపిస్తుంది? జగన్నాథరావు గడగడా వణికేడు. పెగ్గి పది కనిపెట్టింది. ముఖం చిట్లించుకుంది. కొంతసేపటికి జగన్నాథరావు సాహసం తెచ్చుకుని, "పెగ్గి! నీకోసం యీ వుపయం అల్లా చాలా తమాషా లాడేను సుమా! ఎక్కడికి వెళ్లేవో చెప్ప నేనా చెప్పవు కావు! ఎవరా మార్టిన్ దొర? నీకు బంధువుడా? నన్ను నీతో కూడా తీసికొని వెళ్లేవు కావేమి? నేనుకూడా అతనిపరిచయం చేసుకుందునే! అదికాక, పెగ్గి! నేనాత్రంగా చూస్తూన్న సమయంలో నువ్వు కనబడక పోతే నాకెలా వుంటుందో చెప్పు! నీవు నన్ను కాస్త కనిపెడుతూ వుండాలి గాని యిలా వేచేస్తూవుంటే యెలాగ?" అనేసరికి పెగ్గిసు దిగ్గున బల్ల దగ్గరనుండి లేచింది. "జాణ్ దొరా, నీమాటలకూ నీప్రశ్నకీ నాకేమీ అర్థం బోధపడ లేదు. ఆడవాళ్లూ మనుష్యజాతిలో వాళ్లే. వాళ్లకీ కొన్ని సొంతపను లుంటాయి. ఇరవై నాలుగుగంటలూ మగనితో కనిపెట్టుకో వుండడానికి నేను హిందూభార్యను కాననిమాత్రం నీవు జ్ఞాపకంవుంచుకోవాలి. ఇప్పటి నీయీప్రవర్తన నాకేమీ నచ్చలేదు. నీచూపులూ మాటలూకూడా అనుమానాన్ని సూచిస్తున్నాయి. దానివల్ల నాకు చాలాపరాభవం అయింది. నీ విలా నన్ను క్రిందు చేయడానికి నీ కధికారం లేదు. నీతప్పు నీవు తెలుసుకుని దానిని ఒప్పుకొని నామన్నన పొందుతేనేకాని నేను నీతో సమానంగా యీయింట్లో మసలలేను" అని తీవ్రంగా చెప్పి కందగడ్డలా యెఱ్ఱపడినముఖంతో తనగదిలోకి పోయింది. జగన్నాథరావు నిలువునీరయిపోయాడు. పెదవి వణికింది; ముఖంమీద ముచ్చెమటలూ గ్రమ్మేయి. కన్నులు చెమ్మగిల్లేయేమో! ఉఁ అని జగన్నాథరావు కుర్చీలోంచి లేచి వరాండాలోకి వచ్చేడు. చేతిరుమాలుతో ముఖం తుడుచుకున్నాడు. ఇలా పలక్కించుకున్నాడు, 'అబ్బ! మోసపోయిపోయింది పెగ్గిసు! యెంత టెక్కు చూపించింది! దీనిధర్మమా అని నాకు పెండ్లాడే తెలివి తెప్పించింది. ఇప్పుడిప్పుడు మొగ్గదొడుగుతూన్న నాప్రణయలత ఇట్టే తెంపేసింది. సున్నితం లేని శృంగారం యేం చెయ్యనూ? ఆడుదానికి శరీరంకంటె మనస్సు మనస్సుకంటె మాటలూ సున్నితంగా వుండాలిగాని అటువంటియివైతే యెలాగు? ఇంగ్లీషు ఆడమనస్సు యిలాగే వుంటుందా? క్లారా యెప్పుడూ నాకిలా కనబడలేదు. అయితే పెళ్లి యీదాకా వున్న లాలిత్యం పెళ్లయినతరవాత పోతుంది గాబోలు. దరిద్రుడు వానలో తలగడుక్కుందా మనుకునేసరికి వడగళ్లు కురిసిందట. ఇక నా కీజన్మానికి సుఖం లేదు గాబోలు! నాకూ పెగ్గిసుకీ మరిజతపడదు. నేను దానిమన్నన పొందాలట! నేచేసిన తప్పేమిటో? ఇలాఅయితే నే నెలా గడుపుకోవడం? శృంగారంకోసం పోతే దుఃఖం వెంటాడుతూం దేమిటి! అయినా ఆడుదానికింత స్వేచ్ఛ తగదంటాను. ఆడది మగవాడిని గుఱ్ఱాన్ని తోలినట్టు కమ్చీ పట్టుకుని తోలితే యెలాగు? ఈభాగంలో మహమ్మదీయస్త్రీలు నయమంటాను. చక్కా వాళ్లు అసూర్యంపశ్యలై వుంటారు. అందానికి లోటు లేదు. పోతుంటేగ వాళ్లకంటపడుదుగదా. ఆకట్టుకున్న నాడే జాగ్రతకోవాలి శృంగారమంతాను. జనానాలోని ఆవుద్యానవనంలో ప్రియుడితోకూడా పువ్వయిపోతుంది. వాళ్ల కీఆటంకాలూ వుండవు... చెడ నీచెడ్డాను, మహమ్మదీయులలోకంటకూడా కొంత చూస్తాను. ఈముండతో చెప్పకుండా లేచిపోతాను. తరవాత అది తలబ్రద్దలుకొట్టుకోనీ, నాకేమిటి? పుక్కిటుట్టుకున్న కుండకి పద్దేమిటి?'

## 3

జాణ్దొరగారయిన జగన్నాథరావుగారు ఇస్లామియాసాహెబుతో నాలుగువిధాలా నచ్చచెప్పి జన్నాసాహెబయ్యేడు. వేళతప్పకుండా నమాజ్ చేస్తున్నాడు. నాటినుండీ తనకు వడ్డీ యివ్వనక్కరలేదని బాకీదార్ల పేర రిజష్టరీవుత్తరాలు వ్రాసేడు. వేళ్ల వుంగరాలు తీసేశాడు. ఆఫాయిజమా, మీగాళ్లవరకూ ఆల్పాల్చీ, ఆబోడి తలమీద దబ్బకాయచిప్పటోపీ, ఆభుజంమీద గులాబిరంగుపువ్వుల యెఱ్ఱరుమాలూ, కాలినడావూ జగన్నాథరావు పచ్చితురకలాగే వున్నాడు. సాయిబుకు తగిన బూబుకోసం చూస్తున్నాడు జన్నా. అమీరుఉసేనకు పెళ్లీడు పిల్ల వుందని విన్నాడు. తనకామెనీయవలసిందని బడేమియాచే సిఫార్సు చేయించుకున్నాడు. పెళ్లాడేడు. జన్నాకి బూబును చూడాలి అని పెళ్లికామ్యానాలోనే తమాషా లావయింది గాని వాళ్ల బ్బూబును కంటపడతారా? తరవాత యెలాగైతేనేం బూబూసాయిబూ

కలుసుకున్నారు. తిరిగి తనకు సౌఖ్యదినాలారంభించే యనుకున్నాడు జన్నా. ఒకక్షణమైనా ఉన్నీని విడవకూడదనుకున్నాడు. దినమల్లా జనానా ఉద్యానంలోని ద్రాక్షపొదల్లో ఉన్నీతో కూడా దాగుడుమూతలాడుకోవాలనుకున్నాడు. జన్నా అస్తమానం జనానాలో వుంటే క్రొత్తపెళ్లికూతుర్ని చూడవలసిన తక్కిన బాబులా జనానాలోకి రావీలులేకపోయింది. అంచేత ఉన్నీ యేదో ఓనెపంమీద జన్నాను ఎడపెడుతూవుండేది. జన్నాకి చాలాయిబ్బందిగా ఉండేది. దేనికోసం అయితే తాను దేవులాడుతున్నాడో ఆసుఖానికి కూడా అంతరాయం వచ్చింది.

జన్నా వొకనాటిమధ్యాహ్నం "ఉదయంనుండీ ఉన్నీని చూడలేదు! ఎప్పుడు చూస్తే అప్పుడే సరిఅని సర్దుకోవడానికీ జన్మం యెరువుసొమ్మా? లేకపోతే సౌఖ్యం మనకేవరేనా పుణ్యానికిస్తున్నారా? నేనిలా యిరుక్కుని వుండలేను. సంధ్యారాగంలో రెక్కలు చక్కా విప్పి యెగురుతూన్న పక్షిలాగు శృంగారాకాశాన్ని అనురాగంలో నాయిష్టం వచ్చినంతసేపూ నేనెగరవలసిందేకాని యీకారుకారుమబ్బులూ యీచిదపచిదపముసురులూ నాకు పనికిరావు." అనుకుంటూ జనానాలోకి వెళ్లబోయేడు. గుమ్మంలో దాసీనిలబడి ఇప్పుడు జనానాలోకి పోకూడదంది. జగన్నాథరావు మనస్సు చలికిలబడ్డట్టయింది. కన్ను తెల్లబడ్డాయి. ఆక్షణం తన్ను జనానాలోకి రానీయకపోతే యికయెప్పుడూ రానని దాసీచేత వున్నీకి కబురుపెట్టేడు. ఎవరేంచేసినాసరే, అప్పుడు జనానాలో ప్రవేశించితీరాలన్నాడు. దాసీచెప్పిన ఆమాటలు వినగానే బాబుముఖం ఎఱ్ఱబడ్డాది. చేతిపిడికిళ్లు గట్టిగా మూసి, భుజాలెగబెట్టుకుని, అలిసిపోయినట్టు గబగబా ఊపిరితీసి తక్కినబాబులు వినకుండా దాసీతో నేమిటో చెప్పి, మళ్లా యెప్పట్లాగ తక్కినబాబులతో మాట్లాడుతూంది. దాసీవచ్చి "ఇప్పుడు జనానాలోకెంతమాత్రం రావద్దనిన్నీ, బలవంతంగా జనానాలో ప్రవేశించే పురుషుడికి ఖురాన్ నేశిక్షవిధిస్తుందో చదువుమనిన్నీ బాబుగారు చెప్పే"రంది. ఈజవాబుతో జగన్నాథరావు మతిపోయింది. హా! భగవంతుల దా! అని నేలకూలబడ్డాడు. అరచేతిలో తలపెట్టుకుని హాహాకారాలు చేసేడు. 'నాభార్యవిషయంలో నాకు స్వేచ్ఛలేకపోతే ఇంకా భార్యాయెందుకూ? దిక్కుమాలినఖురాను నా భార్యజనానాలోకి నేను వెళితే నన్ను శిక్షిస్తుందట. ఔరా! నాస్థితి చూస్తే నాకే నవ్వు యేడుపూ ఒక్కమారుగా వస్తున్నాయి! బాగుంది! తుదకబ్బిరా సురకభావన్నట్టుంది నాబ్రతుకు! ఎంతవెఱ్ఱినైపోయాను! శృంగారంకోసం బంగారంలాంటికాపురం పాడుచేసుకున్నాను! పాపం, శ్యామల నాకెప్పుడూ యెదురాడేది కాదు! నోటిలో పళ్లున్నసౌఖ్యం పళ్లూడితేనేగాని తెలియదు. దిక్కుమాలిన శృంగారం వికారంక్రింద తేలింది!



## ౪

ఆపూలతోటలో తీర్చికట్టినట్టు కనబడుతూన్న ఆచిన్నబంగళాలో శ్యామలా అత్తగారూ వున్నారు. శ్యామలసహజంగా అందమైందేగాని భర్త పరారీఅయిపోయిన దగ్గరనుండీ చింతతో చిక్కి సగమయిపోయింది. ఆచీకిచీరా చిపిరితలా గల శ్యామల చెక్కిళ్లమీద కన్నీటి కాల్వలజాడలు కనబడుతున్నాయి. అత్తగారిముఖంలో వగనిముఖలక్షణాలు కొన్నిచూచి శ్యామల ఒకప్పుడు ఆనందంపొందిపోతూవుండేది. ఒకప్పుడు అత్తగారిపైట చెరగు ముఖంలో దాచుకుని వెక్కివెక్కి యేడ్చేది! అత్తగారు ఓదారుస్తూవుండేది.

సాయంకాలసమయం అయింది. ఇంటిచుట్టూవున్న తోట సాంధ్యరాగంలో చిరునవ్వునవ్వుతూంది. పువ్వుల వాసన కిటికీలలోంచి గదినంతా అల్లేసింది. పంజరంలో వున్న మైనగోరు "జగన్నాథరావూ" అని పిలిచింది. శ్యామల మరి నిలబడలేకపోయింది. జాలిగా మైనగోరవేపుచూసింది. "శ్యామలా! జగన్నాథరావు వచ్చేడు తలుపుతియ్యే" అంది. వెఱ్ఱిదానిలాగు శ్యామల గబగబా వెళ్లి వీధితలుపు తెరిచింది. కొంచెంవంగి యిటూ అటూ చూచింది. శ్యామలకండ్లనిండా నీళ్లు గ్రమ్మేయి. నిరాశచేత క్రిందిపెదవి మణిగింది. ఇంతలో యెక్కడినుంచో "శ్యామలా" అన్నపిలుపు వినబడింది. త్రుళ్లిపడి శ్యామల నాలుగుదిక్కులా చూచింది. దూరంగా తొగరుచెట్టు క్రింద బిళ్లకచ్చకట్టుకుని షర్టుకోటుతో ముసుకొని స్లా చుట్టుకొని ఒకవ్యక్తి నిలబడ్డాడు. శ్యామలదృష్టులూ వాని దృష్టులూ కలుసుకున్నాయి. "శ్యామలా! క్షమించు" అన్నాడు జగన్నాథరావు. శ్యామల అతనిని పోల్చింది. చాచివుంచిన జగన్నాథరావుచేతుల్లో పరుగునవచ్చి శ్యామల వాలింది. ఆమెమనస్సప్పుడు కన్నీరుగా కరిగిపోతూందా అన్నట్టు, తల జగన్నాథరావు వక్షముమీద వాల్చి వెక్కి వెక్కి యేడ్చింది శ్యామల. చెట్టుకొమ్మల లోనుండి తెల్లనివెన్నెల శ్యామలముఖంమీద ప్రసరించింది. చిన్నగాలి వీచింది. తొగరుపువ్వులు వాళ్లిద్దరిమీదా జల్లున రాలేయి. ఒకటో రెండో కన్నీటిబొట్లు జగన్నాథరావు కండ్లనుండి శ్యామలచెక్కిళ్లమీద రాలేయి. నిజమైన శృంగారం యిదీ అని జగన్నాథరావు ఒక్కనిట్టూర్పు విడిచేడు.



---

# ఆదిమాంధ్రకన్య

కొట్రపులపల్లి రామమూర్తిగారు

వాయుతాడితనీల వారిదరాశినా నెరివెండ్రుకలకొప్పు నీటుఁ జెంద,
నీలాంబుదావృత బాలార్కకాంతితో నుదుటఁ గుంకుమబొట్టు ముదముఁ గొలుప,
కరిమబ్బుపై వెల్గు సురచాప మనవొప్ప నాణిముత్తెపు నత్తు రాణఁ జెలఁగ,
మేఘమాలికలోని మెఱపుఁదీవియఁ బోలి ముక్కడ్డబాస తళుక్కురనఁగ,
కంకణా లురుములరీతి ఘల్లురనఁగ - కర్షకులవేల్పు వర్షర్తుకన్యవోలె
సదమలాంధ్రజాతీయవేషంబుతోడ - నలరుఁ బచ్చపైరుల నాదిమాంధ్రకన్య.

---